ChimataMusic.com

## ఘనాఘన సుందరా.. కరుణారసమందిరా..

**చిత్రం: భక్త తుకారాం (1973)**

**పాడినవారు:  ఘంటసాల**

**గీతరచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి**

**సంగీతం: ఆదినారాయణారావు**

---

**పల్లవి:**

హరి ఓం.. హరి ఓం.. హరి ఓం..

ఆ అ ఆ అ ఆ ఆ అ ఆ.. ఆ ఆ ఆ.. ఆ ఆ ఆ ఆ ఆ..

ఘనాఘన సుందరా.. కరుణారస మందిరా..

ఘనాఘన సుందరా.. కరుణారస మందిరా..

అది పిలుపో.. మేలుకొలుపో..

నీ పిలుపో.. మేలుకొలుపో..

అది మధుర మధుర మధురమౌ ఓంకారమో..

పాండురంగ.. పాండురంగ!!

ఘనాఘన సుందరా.. కరుణారస మందిరా!!

**చరణం 1:**

ప్రాభాత మంగళ పూజా వేళ.. నీ పద సన్నిధి నిలబడి, నీ పద పీఠిక తలలిడి..

ప్రాభాత మంగళ పూజా వేళ.. నీ పద సన్నిధి నిలబడి, నీ పద పీఠిక తలలిడి..

నిఖిల జగతి నివాళులిడదా..  నిఖిల జగతి నివాళులిడదా..

వేడదా, కొనియాడదా.. పాండురంగ, పాండురంగ!!

ఘనాఘన సుందరా.. కరుణారస మందిరా!!

## చరణం 2:

గిరులు ఝరులు విరులు తరులు..

నిరతము నీ పాద ధ్యానమే.. నిరతము నీ నామ గానమే!!

గిరులు ఝరులు విరులు తరులు..

నిరతము నీ పాద ధ్యానమే.. నిరతము నీ నామ గానమే!!

సకల చరాచర లోకేశ్వరేశ్వరా.. సకల చరాచర లోకేశ్వరేశ్వరా..

శ్రీకరా.. భవహరా.. పాండురంగ, పాండురంగ!!

ఘనాఘన సుందరా.. కరుణారస మందిరా..

ఘనాఘన సుందరా!!

పాండురంగ, పాండురంగ,పాండురంగ, పాండురంగ

పాండురంగ, పాండురంగ,పాండురంగ, పాండురంగ

పాండురంగ, పాండురంగ,పాండురంగ, పాండురంగ

పాండురంగ, పాండురంగ,పాండురంగ, పాండురంగ